పుష్ప-2 ట్రైలర్ రిలీజ్ ఫంక్షన్ కు హాజరైన బీహార్ డిప్యూటీ సీఎం



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 2 సంపుటి : 13 - సంచిక 185 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ మంగళవారం 18- 11 - 2024 పేజీలు : 8


## కేజ్రీవాల్‌కు షాక్...
## బీజేపీలో చేరిన ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేత




నిన్న ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి... ఈరోజు బీజేపీలో చేరిక

ఢిల్లీ ప్రజలకు సేవ చేయాలనే ఆశయాలు ఆప్ లో కనిపించడం లేదని ఆరోపణ

నేతల రాజకీయ అంశాలు వాటిని అధిగమిస్తున్నాయని వ్యాఖ్య

## మహిళల మానప్రాణాల మీద రాజకీయాలు చేస్తారా? వైసీపీ, టీడీపీపై షర్మిల ఫైర్




ఏపీ శాసనమండలిలో మహిళల భద్రతపై చర్చ

వైసీపీ, టీడీపీ రెండూ రెండేనని షర్మిల విమర్శలు

నిర్భయ, దిశ చట్టాలపై ఆర్భాటం తప్పితే అమలు చేయలేదని ఆగ్రహం 2లో

## నిబంధనాల్లో పత్తి రైతు

ఆదోని మార్కెట్ యార్డుకు విక్రయానికి వచ్చిన పత్తి


ఒక రైతు నుంచి ఎకరాకు 5 క్వింటాళ్లే కొనుగోలు

తేమ ఉందంటూ మరో కొర్రి

ఇప్పటికి కొన్నది 2400 క్వింటాళ్లే

అడ్డగోలు నిబంధనలతో పత్తి రైతు అవస్థలు

తక్కువ ధరకే అమ్ముకొని నష్టపోతున్న రైతులు





**ఆదోని పల్లె వెలుగు న్యూస్** : పత్తి ధర మరింత పతనమయింది. మార్కెట్ యార్డ్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే క్వింటం పత్తి రూ.600 తక్కువకు వ్యాపారులు కొంటున్నారు. ఇలాంటి సమయంలో రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) నిబంధనల పేరుతో కాలయాపన చేస్తున్నది. ఎకరాకు మొదటి కోత 5 క్వింటాళ్లకు మించి కొనలేమని కరాఖండిగా చెప్పి వెనక్కి పంపిస్తున్నారు. మరోవైపు పత్తిలో తేమ ఉందని పేచి పెడుతున్నారు. నిబంధనల సుడిగుండంలో రైతులు పత్తి అమ్ముకోడానికి అవస్థ పడుతున్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ, సీసీఐ సమన్వయ లోపం పత్తి రైతులకు శాపంగా మారింది.

-మిగతా 2లో




**మహానంది. నవంబర్ 18 (పల్లె వెలుగు ప్రతినిధి)**

నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలో అధికారులు అవినీతికి గేట్లెత్తారని పలు సంఘాల నాయకులు, భక్తులు, రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు. ఈ మద్య కాలంలో అధికారులు వింత ధోరణి అవలంబిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీ దృష్ట్యా లఘు దర్శన టికెట్ల విషయంలో బారి అవినీతికి అధికారులు తెర లేపారని పలు టీవీ చానెల్ లో పేపర్లలో మారుమోగుతున్నాయి. పలు సంఘాల నాయకులు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఇదేవిధంగా కూరగాయల లోను అవినీతి కి తెరలేపాలని చూస్తునట్లు తెలుస్తోంది. నిత్యం అన్నదాన కార్యక్రమంలో కూరగాయల వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడమే దీనికి నిదర్శనం. కూరగాయల బిల్లులు ఇష్టం వచ్చినట్లు వేసుకోవచ్చు అనే కోణంలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. నిత్యం దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి సరిపడు కూరగాయలు వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ ను దూరంగా పెట్టాలని ఆలోచనతోనే దాతను కించపరిచే వ్యాఖ్యలు చేశారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. వితరణ లేకుంటే కూరగాయల బిల్లులు ఇష్టం వచ్చినట్లు వేసుకోవచ్చు. దీని కోసమే మార్కెట్ ప్రసాద్ ను దూరం పెట్టలనే ఆలోచనతో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. మహానంది క్షేత్రానికి కొన్నేళ్లుగా ఆర్థికంగా తన సహాయ సహకారాలు అందిస్తున్న దాత మార్కెట్ ప్రసాద్ ను నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని భక్తులు ప్రశ్నిస్తున్నారు. లక్ష దీపోత్సవం కార్యక్రమంలో మార్కెట్ ప్రసాద్ ను చిన్న చూపు చూడడం తో మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. మార్కెట్ ప్రసాద్ తన సహకారానికి విరామం ప్రకటిస్తారని పలువురు చర్చించుకుంటున్నారు . ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దాతను ఒప్పించి విరామం ప్రకటించకుండా చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.



## తెలంగాణ సచివాలయంలో వాస్తు మార్పులు

తూర్పువైపు ప్రధాన ద్వారాన్ని మూసివేస్తున్న ప్రభుత్వం

తలుపులు తొలగించి రేకులతో క్లోజ్ చేస్తున్న ప్రభుత్వం

ఈశాన్యం గేటుకు తూర్పు వైపుకు రానున్న ప్రధాన ద్వారం

తెలంగాణ సచివాలయంలో మార్పులు జరుగుతున్నాయి. తూర్పు వైపు ఉన్న ప్రధాన ద్వారాన్ని (బాహుబలి గేటు) మూసేస్తున్నారు. ఇందులో భాగంగా తలుపులు తీసేసి ఆ ప్రాంతంలో రేకులను ఏర్పాటు చేశారు. ఈశాన్యం గేటుకు తూర్పు వైపుకు ప్రధాన ద్వారం రానుంది. ఇక్కడ మరో గేటును ఏర్పాటు చేయనున్నారు. మిగతా గేట్లను యథావిధిగా ఉంచనున్నారు.

-మిగతా 2లో

## అమెరికాలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అపూర్వ స్వాగతం

న్యూయార్క్ విమానాశ్రయంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి స్వాగతం పలుకుతున్న అమెరికా తెలుగు సంఘాల ప్రతినిధులు



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18 . (నంది పత్రిక ):** అమెరికా దేశం న్యూయార్క్ నగర విమానాశ్రయం చేరుకున్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి అమెరికాలో స్థిరపడ్డ తెలుగు సంఘాల ప్రతినిధులు అపూర్వ స్వాగతం పలికి సాధరంగా ఆహ్వానించారు. 79వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ఈ నెల (నవంబర్ ) 18-22 వరకు అమెరికా లోని న్యూయార్క్ నగరంలో జరిగే ఐక్యరాజ్యసమితి సమావేశంలో భారతదేశ ప్రతినిధిగా మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించనున్నారు. అమెరికా లోని న్యూయర్క్ విమానాశ్రయంలో మా తెలుగు సంఘాల ప్రతినిధులు స్వాగతం పలికి ఆహ్వానించినందుకు ఎంపీ శబరి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అద్దంకి ఎంపీడీవో కార్యాలయంలో అంతర్యుద్ధం

అద్దంకి ఎంపీడీవో కార్యాలయం అధికారి ఆదేశాలు డోంట్ కేర్ అంటున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వారికి వత్తాసుగా నిలుస్తున్న పంచాయతీ కార్యదర్శులు




అద్దంకి, : అద్దంకి ఎంపీడీవో కార్యాలయంలో వార్ నడుస్తోంది. అధికారి ఆదేశాలను డోంట్ కేర్ అన్న విధంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తుండగా, కార్యాలయ పనివేళలలోనే కాకుండా అదనపు సమయం కార్యాలయంలో విధులు నిర్వహించాలని ఎంపీడీవో ఒత్తిడి తెస్తున్నారని అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఆరోపిస్తూ అధికారపార్టీ నేతల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. అద్దంకి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సింగయ్యకు కార్యాలయంలో 2లో

## ఎట్టకేలకు అఘోరీని అరెస్ట్ చేసిన మంగళగిరి పోలీసులు




## కేటీఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

లగచర్ల ఘటనలో దాడికి పాల్పడింది కేటీఆర్ అనుచరులేనన్న మంత్రి

భూములు లేనివారు, స్థానికేతరులు వచ్చి దాడి చేశారన్న మంత్రి

నిందితుడు సురేశ్ తన నుచరుడేనని కేటీఆర్ గతంలో చెప్పారని వెల్లడి 2లో



# కేటీఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. లగచర్ల ఘటనలో కలెక్టర్, అధికారుల మీద దాడికి దిగింది కేటీఆర్ అనుచరులేనని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆందోళనలు శాంతియుతంగా చేయడంలో తప్పులేదన్నారు. కానీ లగచర్లలో భూములు లేనివారు... స్థానికేతరులు వచ్చి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.

ఈ ఘటనలో కీలక నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90సార్లు మాట్లాడినట్లు తెలిసిందన్నారు. అతను రేప్ కేసులోనూ నిందితుడిగా ఉన్నట్లు చెప్పారు. సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ గతంలో అంగీకరించారని వెల్లడించారు. గతంలో తాము కూడా నిరసనలు, ఆందోళనలు చేపట్టామని, కానీ శాంతియుతంగా చేశామన్నారు.

**మూసీ పునరుజ్జీవంపై కేసీఆర్ బయటకు వచ్చి మాట్లాడాలి**

మూసీ పునరుజ్జీవంపై కేసీఆర్ బయటకు వచ్చి మాట్లాడాలని మంత్రి డిమాండ్ చేశారు. కేసీఆర్ బయటకు వచ్చి వద్దని చెబితే ఆపేయడానికి తాము సిద్ధమన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కేవలం మూసీ ప్రాంతానికి పరిమితమయ్యారని, ఆయన యాదాద్రి జిల్లాలో కూడా పర్యటించాలని సూచించారు. కేంద్రమంత్రిగా ఆయన సింగరేణి గురించి ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. మణిపూర్ ఘర్షణల గురించి ఈ కేంద్రమంత్రులు ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు.

ఆర్ఆర్ఆర్ కోసం ఇప్పటికే 90 శాతం భూసేకరణ చేసినట్లు మంత్రి తెలిపారు. జనవరిలో టెండర్లు పిలుస్తామన్నారు. రైతులకు పరిహారం చెల్లించాకే పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. వేల కోట్ల రూపాయలు వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే గత ప్రభుత్వం అప్పగించిందని విమర్శించారు. గత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును పక్కకు పెట్టిందని ఆరోపించారు. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై నాడు కేంద్రం స్పష్టత కోరితే... ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు.

# అద్దంకి ఎంపీడీవో కార్యాలయంలో అంతర్యుద్ధం

పనిచేసే అవుట్ సోర్సింగ్ సిబ్బంది (కంప్యూటర్ ఆపరేటర్‌లు)కి మధ్య అంతర్యుద్ధం నడుస్తుంది. తాను కార్యాలయంలో ఉన్నంత సేపు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఒత్తిడి చేస్తున్నారని సిబ్బంది ఆరోపిస్తూ అధికార పార్టీ నేతల వద్దకు వెళ్లి గోడు వెళ్లబోసుకున్నట్లు తెలుస్తుంది. విధులకు సకాలంలో హాజరుకావాలని, అత్యవసరమైన పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశిస్తుంటే విధులు సక్రమంగా నిర్వహించకుండా వ్యవహరిస్తున్నారని ఎంపీడీవో వ్యాఖ్యానిస్తున్నారు.

అధికారుల ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ కనుసన్నల్లో అధికారులు నడవాలి అన్న విధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. తాము లోకల్ కాబట్టి తాము చెప్పిందే వేదమన్నట్లుగా సిబ్బంది వ్యవహారతీరు ఉందన్న విమర్శలు వస్తున్నాయి. ఎంపీడీవో సింగయ్య ముక్కుసూటితత్వంగా ఉండడం, పంచాయతీ నిధులు వినియోగానికి సంబంధించి బిల్లులు చూసేది అవుట్ సోర్సింగ్ సిబ్బందే కావడంతో పంచాయతీల కార్యదర్శులు పలువురు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి వత్తాసుగా నిలుస్తుండడంతో వ్యవహారం ముదిరి పాకాన పడినట్లు తెలుస్తుంది. దీంతో కార్యాలయ సిబ్బంది కూడా రెండు వర్గాలుగా విడిపోయి మరింత ఆద్యం పోస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయాలను ఎవరికి వారే టీడీపీ నేతల ద్వారా మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకు పోయేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితి కొనసాగితే మండలంలో జరిగే అభివృద్ధి పనులకు ఆటంకం కలగడంతో పాటు పరువు బజారున పడే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవతీసుకొని సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో సింగయ్యను వివరణ కోరగా కంప్యూటర్ ఆపరేటర్లుగా ఉన్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది విధులకు స క్రమంగా రాకపోతుండడంతో ఇప్పటికే పలుమార్లు చెప్పడం జరిగిందని తెలిపారు.

# నిబంధనాల్లో పత్తి రైతు

పత్తి విక్రయించుకోవడానికి వందల సంఖ్యలో పేర్లు నమోదు చేసుకున్న రైతులు కేంద్రాలకు వస్తే నిబంధనలతో తిరస్కరిసున్నారు. జిల్లాలో ఈ ఏడాది 2.15 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవడంతో ఎకరాకు 12-15 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. దిగుబడి ఆశించిన స్థాయిలో ఉండడంతో రైతులు సంబరపడ్డారు. అంతలోనే పత్తి ధరలు పతనం కావడంతో కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాలేని పరిస్థితి. మద్దతు ధర కంటే తక్కువగా మార్కెట్ కమిటీలో పత్తిని వ్యాపారులు కొనుగోలు చేస్తుండడంతో ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ అప్రమత్తమై సీసీఐను రంగంలోకి దించింది. కనీస మద్దతు ధర క్వింటం రూ.7521తో ఆదుకుంటుందని రైతులు ఆశించారు. పత్తి పంట సాగుకు పెట్టిన ?పెట్టుబడి ఖర్చులు వస్తాయి. లాభాలు లేకపోయినా అప్పులు తీర్చుకోవచ్చని అనుకున్నారు. కొనుగోలు చేస్తామని సీసీఐ ప్రకటించడంతో రైతుసేవా కేంద్రాలలో నమోదు చేసుకున్నారు. తీరా కొనుగోలు కేంద్రాలకు పండించిన పత్తిని రైతులు తీసుకొస్తే నిబంధనల పేరుతో తిరస్కరిస్తున్నారు. దీపావళి కంటే ముందే అదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పెంచికలపాడులలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా, రైతుల నుంచి కొనుగోలుకు మాత్రం 5 రోజులు కిందే మొదలు పెట్టారు. . ఇప్పటివరకు 144 మంది రైతులు నుంచి కేవలం 2400 క్వింటాళ్లే పత్తిని కొనుగోలు చేసినట్లు సీసీఐ అధికారులు తెలుపుతున్నారు.

**మార్కెట్లో రోజుకు పదివేల క్వింటాళ్లు**

ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ప్రతిరోజు 10వేల నుంచి 12వేల క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొంటున్నారు. పత్తిధర గరిష్ఠంగా రూ.7100 మించి వ్యాపారులు కొనుగోలు చేయడం లేదు. తక్కువ ధరకే ఇన్ని వేల క్వింటాళ్లు వేల మంది రైతులు విక్రయిస్తున్న సీసీఐ నిబంధనల వల్ల మద్దతు ధరకు అమ్ముకోలేక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ఆదోని, కౌతాలం, పెద్దకడుబురు, హాలహర్వి, ఆలూరు, చిప్పగిరి, మంత్రాలయం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు, ప్రాంతాల్లో ఎకరాకు 12-14 క్వింటాళ్లపైగానే దిగుబడి వచ్చింది. కౌతాళం మండలం ఉప్పరహాల్ గ్రామంలో ఎకరాకు 16నుంచి 18 క్వింటాళ్లు దిగుబడి వచ్చిందని రైతులు చెబుతున్నారు. దిగుబడి అధిక మొత్తంలో వచ్చినా వ్యవసాయ శాఖ మాత్రం కేవలం ఎనిమిది క్వింటాళ్లకు దిగుబడి మించలేదని నివేదిక పంపడంతో సీసీఐకి విక్రయించుకునేందుకు కేవలం ఎనిమిది క్వింటాళ్లేనని నిబంధనలు పెట్టింది. దీంతో పత్తి రైతులు అమ్ముకోలేక అవస్థలు పడాల్సిన పరిస్థితి. అమ్ముకునేందుకు కూడా పత్తి రైతులు ఆసక్తి చూపడం లేదు.

**సీసీఐ నిబంధనలు ఇవే....**

పత్తి రైతు ఖరీఫ్‌లో ఈ-పంట నమోదు చేసుకొని ఉండాలి.

గ్రామాల్లో రైతుసేవా కేంద్రాలలో ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలి.

పేర్లు నమోదు చేసుకున్నా సీసీఐ చెప్పిన రోజే కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకెళ్లాలి.

పత్తి బోరాల్లో కాకుండా లూజుగా వాహనాల్లో తేమ లేకుండా తీసుకెళ్లాలి

తేమ 8శాతం నుంచి 12శాతానికి మించరాదు

పత్తికి 8శాతం ఉంటేనే కనీసం మద్దతు ధర రూ. 7521 చెల్లిస్తారు

తేమశాతం ఒక్క శాతం అధికమైన రూ.75పైగా కోత

పట్టాదారు, పాస్ పుస్తకం బ్యాంకు ఖాతా నెంబరు ఉండాలి

కొనుగోలు చేశాక పది రోజుల తర్వాత చెల్లింపులు రైతు ఖాతాలో జమ

ఎకరాకు మొదటి కోత దిగుబడిలో 40 శాతం మాత్రమే మొదట కొనుగోలు. అలా మూడు సార్లు విక్రయించుకునేందుకు నిబంధన

సోమవారం నుంచి శుక్రవారం వరకు వారానికి ఐదు రోజులే కొనుగోలు

కొనుగోలు కేంద్రాలకు వచ్చాక నిబంధనల పేరుతో సతాయింపు.

మద్దతు ధర ఉత్తిదే

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ఉత్తిదే. మార్కెట్లో ధరలు పతనమైనప్పుడు ఆదుకోవాల్సిన ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ రైతులను సతాయిస్తున్నారు. దిగుబడి ఉన్నా ధర లేక సీసీఐకి విక్రయించుకుందామంటే ఎకరాని ఇంతే కొంటామంటూ చెప్పండం భావ్యం కాదు. తీరా కొనుగోలు కేంద్రానికి వచ్చాక కొనుగోలు చేస్తారన్న నమ్మకం కూడా లేకుండాపోయింది. నిబంధనల వల్ల మద్దతు ధరకు అమ్ముకోలేక తక్కువ ధరకే అమ్ముకుంటున్నాము.

– సీతారాం రెడ్డి, పత్తి రైతు, నెరణికి గ్రామం, ఆలూరు

నిబంధనలు సడలించాలి

మార్కెట్‌లో రోజురోజుకు పత్తి ధరలు పతనమవుతున్నాయి. మద్దతు ధర కల్పిస్తామని సీసీఐ కొనుగోలు చేస్తున్న రైతులకు నిబంధనలు పెట్టింది. తేమశాతం, ఎకరాకు మొదట 40శాతం కొంటామని చెప్పడం రైతులను ఇబ్బందులు కలిగించడమే. నిబంధనలు సడలించి రైతుతో ఎన్ని క్వింటాళ్ల పత్తి ఉన్న సీసీఐ మద్దతు ధరలో కొనుగోలు చేయాల్సిందే లేనిపక్షంలో రైతులతో ఆందోళన చేపట్టాల్సి వస్తుంది.

– వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆదోని

నిబంధనల మేరకే కొనుగోలు

వ్యవసాయ శాఖ దిగుబడి సూచించిన మేరకే రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నాం. వ్యవసాయ శాఖ ఆన్‌లైన్‌లో మొదటికోతలో ఎకరాకు ఎంత వస్తే అంతే ఆ రైతు నుంచి కొంటాం. అలా మూడు దశల్లో రైతులు విక్రయించుకోవచ్చు. మా చేతుల్లో ఏమీ లేదు.


– సీసీఐ కేంద్ర బాధ్యుడు, ఆదోని

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

వ్యవసాయ శాఖ దిగుబడి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపింది. సీసీఐ మూడు విడతల్లో రైతు నుంచి కొనుగోలు చేస్తుంది. మొదట విడతలో 40శాతం పత్తి దిగుబడి, రెండో విడతలో 40శాతం, చివరి కోత దిగుబడి 20శాతం కొంటుంది. కొన్ని నిబంధనలు సడలించాలని ప్రభుత్వాన్ని కోరాం. రైతులు ఆందోళన చెందకుండా మద్దతు ధరకు విక్రయించుకోవాలి.

## పేద ప్రజలకు ఇంటి స్థలాన్ని ఇచ్చి, పక్కా గృహాలను నిర్మించాలని సిపిఐ ధర్నా

**నందికొట్కూరు నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని, గృహ నిర్మాణానికి రూ5 లక్షల చొప్పున మంజూరు చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నందికొట్కూరు పట్టణం నందు మారుతి నగర్, హాజీ నగర్, సాయిబాబాపేట లోని సచివాలయాల వద్ద సిపిఐ నగర కమిటీ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నగర కమిటీ. ఏపీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పేద ప్రజల వ్యక్తిగత అర్జీలు, ఇళ్ల స్థలాల కోసం ,గృహ నిర్మాణం కొరకు సచివాలయ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వి.రఘు రామ్మూర్తి, శ్రీనివాసులు. ఏపీ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి రజితమ్మ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణంలోని పేద బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు ఇంటి స్థలం లేని వారికి ఒక్కొక్కరికి లబ్ధిదారులకు రెండు సెంట్లు స్థలాన్ని మంజూరు చేసి, గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు స్థలం మంజూరు చేసి నిర్మాణం కోసం రూ లక్ష 80 వేల రూపాయలు మంజూరు చేయడం వల్ల లబ్ధిదారుడు గృహ నిర్మాణాన్ని. అధిక ధరల వల్ల పూర్తి చేయలేదు. సిమెంటు, ఇసుక, ఐరన్, ఇటుకలు, కలప ఇంటి నిర్మాణ సామాగ్రి అధిక ధరలు వల్ల లబ్ధిదారుడు నిర్మాణాలను పూర్తి చేయకపోవడం బాధాకరమని వారన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన తర్వాత పేద ప్రజలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం నిర్మాణం కోసం రూ ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని చెప్పి అధికారం వచ్చి ఆరు నెలలు కావస్తున్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవాలని వారన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల వారికి మైనార్టీ వారికి ఆదివాసులకు దళితులకు పేద ప్రజలకు అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు గృహ నిర్మాణం మంజూరు చేసి ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నాయకులు రవికుమార్,ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యేసన్న,తిరుపాలు,బాలరాజు,మహిళా సమైఖ్య నాయకురాలు స్వర్ణలత,జయమ్మ, ఆశాబి,ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు మహానంది,వినోద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేజ్రీవాల్‌కు షాక్...
## బీజేపీలో చేరిన ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేత

వచ్చే ఏడాది ప్రారంభంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. నిన్న ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నేత కైలాశ్ గెహ్లోట్ తాజాగా బీజేపీలో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీలో ఆయన కీలక నేతగా వ్యవహరించారు. ఢిల్లీ రవాణా శాఖ మంత్రిగా పని చేశారు. ఆయన నిన్న మంత్రి పదవితో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని కేజ్రీవాల్‌కు పంపించారు.

ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి హామీలు ఇస్తోందని, అందుకే ఆ పార్టీ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోందని తన రాజీనామా లేఖలో ఆరోపించారు. ఢిల్లీ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఏర్పడిన ఆమ్ ఆద్మీ పార్టీలో ఇప్పుడు ఆ ఆశయాలు కనిపించడం లేదన్నారు. పార్టీ నేతల రాజకీయ అంశాలు వాటిని అధిగమించినట్లు పేర్కొన్నారు.

**కైలాస్ సింగ్ బీజేపీలో చేరడంపై స్పందించిన ఆప్**

ఢిల్లీ మంత్రి కైలాశ్ గెహ్లోట్ రాజీనామాపై ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ స్పందించారు. బీజేపీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని, తన కుట్రలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే తాజా పరిణామం చోటు చేసుకుందని వ్యాఖ్యానించారు. ఐదేళ్ల పాటు ప్రభుత్వంలో ఉన్న గెహ్లోట్ ఎలాంటి ఆరోపణలు చేయలేదని, ఇప్పుడు మాట్లాడటం ఏమిటన్నారు. బీజేపీ ఇచ్చిన స్క్రిప్ట్‌ను ఆయన చదువుతున్నారని ఆరోపించారు.

**సంజయ్ సింగ్ వ్యాఖ్యలకు కైలాశ్ కౌంటర్**

సంజయ్ సింగ్ వ్యాఖ్యలకు కైలాశ్ కౌంటర్ ఇచ్చారు. 2011-12లో అన్నా హజారే సమయంలో ఉద్యమం నుంచి తాను ఉన్నానని, ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశానని... అలాంటి తాను రాత్రికి రాత్రి ఎలా నిర్ణయం తీసుకుంటానని ప్రశ్నించారు. ఒత్తిడి వల్లే తాను ఈ అడుగు వేశానని చెబుతున్నారని, తాను ఎప్పుడూ అలాంటి నిర్ణయాలు తీసుకోలేదని స్పష్టం చేశారు.

%దీభూ-ాూుూా చీవష ణవశ్రీష్ట్రఱ

## మహిళల మానప్రాణాల మీద రాజకీయాలు చేస్తారా? వైసీపీ, టీడీపీపై షర్మిల ఫైర్

రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ ఆమె సోషల్ మీడియాలో వైసీపీ, టీడీపీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల మానప్రాణాల మీద రాజకీయాలు చేస్తారా? అంటూ మండిపడ్డారు. మహిళలపై అత్యాచారాలను, అఘాయిత్యాలను నివారించడంలో గత పదేళ్లుగా టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఇవాళ రాష్ట్ర శాసనమండలిలో జరిగిన చర్చే అందుకు నిదర్శనమని తెలిపారు.

“2014-19 మధ్య రాష్ట్రంలో 83,202 కేసులు నమోదయ్యాయట. 2019-24 మధ్య నమోదైనవి 1,00,508 కేసులట. తమ పాలనలో కంటే వైసీపీ హయాంలోనే 20 శాతం ఎక్కువ కేసులు నమోదయ్యాయని టీడీపీ ఆరోపిస్తే... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోజుకు సగటున 59 అత్యాచార ఘటనలు నమోదవుతున్నాయని వైసీపీ అంటోంది.

గత పదేళ్లలో దాదాపు రెండు లక్షల కేసులు నమోదయ్యాయంటే, మహిళలకు భద్రత కల్పించడంలో మన రాష్ట్రం ఎక్కడుందో అర్థమవుతోంది. రాష్ట్రంలో నేరాలను అరికట్టలేని వైసీపీ, టీడీపీ సిగ్గుతో తలదించుకోవాలి. నిర్భయ, దిశ వంటి చట్టాలు పేరుకు మాత్రమే.

మహిళలపై వికృత చేష్టలకు పాల్పడితే నిర్భయ చట్టం కింద 40 రోజుల్లో కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు... దిశ చట్ట కింద 20 రోజుల్లోనే చర్యలు తీసుకుంటామని జగన్ మహిళల చెవుల్లో క్యాలీఫ్లవర్లు పెట్టారే తప్ప... చట్టాలను మాత్రం అమలు చేయలేదు. పదేళ్లలో ఒక్క నేరస్తుడికైనా కఠిన శిక్ష పడిందా?

కేసులు ఛేదించాల్సిన పోలీసులను కక్ష సాధింపు చర్యలకు వాడుకుంటున్నారు. అభివృద్ధిలో చివరిస్థానం... డ్రగ్స్ వాడకంలో, మహిళలపై అఘాయిత్యాలలో ప్రథమస్థానం... ఇదీ మన రాష్ట్ర దుస్థితి” అంటూ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

## అన్నాడీఎంకే బంపర్ ఆఫర్... సభకు వస్తే కుర్చీ ఫ్రీ!

రాజకీయ సభలకు జనాలు వస్తేనే నిండుదనం వస్తుంది. అందుకే పార్టీలు బహిరంగ సభలకు ప్రజలను రప్పించడాన్ని ఓ సవాలుగా తీసుకుంటాయి. ఇతర పార్టీల కంటే తమ సభకు ఎక్కువ మంది వచ్చారని చూపించడానికి తహతహలాడుతుంటాయి.

తాజాగా, తమిళనాడు విపక్షం అన్నాడీఎంకే సభకు జనాన్ని ఆకర్షించేందుకు వినూత్నమైన ఎత్తుగడ వేసింది. సభకు వస్తే కుర్చీ ఫ్రీ అని బంపర్ ఆఫర్ ప్రకటించింది. సభకు వచ్చిన వాళ్లు, సభ ముగిశాక కుర్చీ తీసుకెళ్లిపోవచ్చని వెల్లడించింది.


తిరుపూర్ పెరుమానల్లూర్ లో అన్నాడీఎంకే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. జనసమీకరణ బాధ్యతను అన్నాడీఎంకే అధిష్ఠానం స్థానిక నేతలకు అప్పగించింది. దాంతో, వారు ఈ సమావేశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని... “సభకు రండి, కుర్చీ పట్టుకెళ్లండి” అంటూ ఆఫర్ అనౌన్స్ చేశారు. ఈ మేరకు 1,500 కుర్చీలను ఏర్పాటు చేశారు. దాంతో ఈ సమావేశానికి జనాలు భారీగా తరలివచ్చారు. సభకు హాజరై, ఎంచక్కా కుర్చీలను ఇంటికి పట్టుకెళ్లారు.

## తెలంగాణ సచివాలయంలో వాస్తు మార్పులు

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఉండటంతో ఆ లోపు వాస్తు మార్పులు పూర్తి చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

దాదాపు రూ.3.20 కోట్లతో ప్రభుత్వం ఈ మార్పులు చేస్తోంది. సచివాలయానికి ప్రస్తుతం నాలుగు వైపుల ప్రధాన గేట్లు ఉన్నాయి. తూర్పు వైపు లుంబినీ పార్క్ ఎదురుగా ఉన్న బాహుబలి గేటు నుంచి మాజీ సీఎం కేసీఆర్ రాకపోకలు జరిపేవారు. ఆ గేటు నుంచి సచివాలయం లోపల ప్రధాన ద్వారం వరకు రాకపోకలను కొంతకాలం నిలిపేశారు. ఆ దారిలోనే తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు చుట్టూ లాన్, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేస్తున్నారు. నైరుతి, ఈశాన్య గేట్లను కలుపుతూ రోడ్డును కూడా వేస్తున్నారు.

పశ్చిమం వైపు మింట్ కాంపౌండ్ ఉంది. ఈ ద్వారాన్ని ఎక్కువగా ఉపయోగించడం లేదు. ఇక్కడ ఎలాంటి మార్పులూ చేయడం లేదు. సచివాలయం నిర్మాణం తర్వాత మార్పులు చేయడం ఇదే తొలిసారి. కొత్త సచివాలయ భవనాన్ని నాటి సీఎం కేసీఆర్ గత ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి

### జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమానికి 78 ఫిర్యాదులు

### -విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 .పల్లె వెలుగు న్యూస్ :**నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 78 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అతారింటి వేదింపులు,ఉదోగం ఇప్పిస్తానని మోసాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.



## కోర్టు పరిధిలో ఉన్న భూములను అమ్మకాలు నిలిపివేయాలి

### -జిల్లా కార్యదర్శి మస్తాన్వలి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** కోర్టు పరిధిలో ఉన్న భూములను ఎవరు అమ్మ రాదు కొన రాదు కానీ నంద్యాల మున్సిపల్ ఆఫీస్ వెనక ఉన్న స్థలాలు ఆ విధంగా జరుగుతున్నది ఈ విషయంపైన సబ్ రిజిస్టర్ అధికారులు మున్సిపల్ అధికారులు రెవిన్యూ అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఫారుక్ జోక్యం చేసుకొని నిలిపివేయాలని నంద్యాల ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి కోరారు.రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా తీసుకుని వచ్చే చట్టం ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిర్ణయించుకుని తీర్మానం చేస్తారు అప్పుడు కబ్జాదారుల భూములు వాస్తవంగా ఎవరివైతే ఉన్నాయో వారికి చెందురెట్లు చేస్తుంది ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది అప్పుడు కొన్నవాళ్లు డబ్బులు ఎవరు ఇవ్వక అప్పులతో ఆందోళనతో రోడ్డుపైకెక్కి ఆత్మహత్యలు శరణమని చేసుకోవాల్సి వస్తుంది దీని అంతటి కర్ణం %బ%భూములను తప్పుడు రిజిస్ట్రేషన్ నెంబర్లతో రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేసుకుని అక్రమంగా వ్యాపారం చేస్తూ ప్రజలను మోసం చేస్తూ ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలకు కూడా ఆలోచన చేసి ఆ భూములు ఎవరు కొనవద్దు అమ్మ వద్దు అని తెలియజేస్తే బాగుపడుతుంది అన్నారు.నంద్యాలకు శాంతియుత వాతావరణం కలుగుతుంది అని నంద్యాల ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి తెలియజేసారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి నాయకుని పరామర్శించిన బైరెడ్డి.

**నందికొట్కూరు / లక్ష్మాపురం నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** గత కొన్ని రోజుల క్రితం లక్ష్మాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ సిరిగిరి సుజాత భర్త టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల గురి కావడం జరిగింది. దీంతో కర్నూల్ ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స అనంతరం లక్ష్మాపురం గ్రామానికి చేరుకోవడం జరిగింది. ఈ విషయం స్థానిక టిడిపి నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం సర్పంచ్ సిరిగిరి సుజాత భర్త వెంకట్ ఇంటి వద్దకు చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు సురేష్ రెడ్డి ,శేఖర్, వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



### జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన

## బాల అకాడమి పాఠశాల విద్యార్థి జీవన్ కృష్ణ



### -సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థి.

### నంద్యాలకు,పాఠశాలకు,తల్లిదండ్రులకు, కోచ్ కు మంచిపేరు తెచ్చిన విద్యార్థి.

### -హర్యానాలో జాతీయస్థాయి తైక్వాండో పోటీలు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 . పల్లె వెలుగు న్యూస్**):క్రీడల్లో నంద్యాల మరో చరిత్ర సృష్టించింది.బంగారు పతకం తో పాటు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు నంద్యాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణం.నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని రవీంద్రా హైస్కూల్,బాల అకాడమి సిల్వర్ ఓక్స్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న కురువ జీవన్ కృష్ణ ఏపి 38 సబ్ జూనియర్స్ యూ-25 కేటగిరిలో తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకం తో పాటు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయ్యారు.చిన్నతనంలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు.కార్తీక మాసం మూడవ సోమవారం ఉదయాన్నే శివయ్య మంచి శుభవార్త తెచ్చారని ఆనందాన్ని అందరితో పంచుకున్నారు.సమాజంలో కనిపించని దేవుడు తర్వాత కనిపించే దేవుళ్ళు వైద్యులు,ఉపాధ్యాయులు అనడంలో సందేహం లేదు.పుట్టిన ప్రతి ఒక్కరికీ దేవుళ్ళు జన్మనిస్తే...పుట్టినప్పటినుంచి ఆరోగ్యం కాపాడుతున్న వైద్యులు దేవుళ్ళతో సమానం.చిన్నతనంలో వచ్చీరాని మాటలతో సమాజంలో మంచి పేరు,హెూదా కావాలంటే డబ్బు కన్నా ప్రధానమైనది విద్య మాత్రమే.ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలి అనే సంస్కారం నేరిపించేవారే గురువులు.చిన్ననాటి నుంచి చిన్నారులు అల్లరి చేస్తున్నా వారు పెద్దవారు అయ్యి మంచి విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల కంటే ఎక్కువ ఆరాటపడేది ఉపాధ్యాయులే.ఇల్లు కట్టుకోవాలంటే పునాదులు ఎంత ముఖ్యమో చిన్నతనం నుంచే ఉపాద్యాయులు అందించే విద్యా బోధన అంతా ముఖ్యం.మంచి పాఠశాలలో చేర్పిస్తేనే ఉన్నత శిఖరాలకు చేరుతారని ప్రతి తల్లిదండ్రులు మంచి పాఠశాలల్లో చేర్పిస్తారు.తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగానే కుల మతాలకు అతీతంగా విద్యాబుద్ధులు నేర్పిస్తున్న పాఠశాలనే ఆ తల్లిదండ్రులు ఎంచుకోవడం,చిన్న తనంలోనే ఊహించని విధంగా కుమారుడు జాతీయ స్థాయికి ఎదిగేందుకు కృషిచేసిన రవీంద్రా పాఠశాల యాజమాన్యానికి విద్యార్థి తల్లి దండ్రులు సూర్య ప్రకాష్,సంధ్యా రాణీలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.రవీంద్రా పాఠశాల యాజమాన్యం రవీంద్రనాథ్, మాధవీ లత లు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవితవ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే విద్య తో పాటు సమాజంపై అవగాహన అవసరమని తెలుసుకున్నారు.చిన్నతనంలో ఉన్న పిల్లలకు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు, ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల పోలీసుల త్యాగాలు,రాజకీయ నాయకులు,వైద్యులు,ఇంజనీయర్స్,వివిధ శాఖలు,వ్యాపారాలు,పండుగలు ఇలా ఎన్నో రకాల యాక్టివిటీస్ ఖర్చుకు వెనకాడకుండా కళ్ళకు కట్టినట్టు విద్యార్థులకు చూపెట్టడంతో విద్యార్థులు ఆసక్తిగా అన్ని




విషయాలు తెలుసుకుంటున్నారు.విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని గ్రహించారు.పాఠశాలలో కొంత సమయం క్రీడలకు కేటాయించారు.విద్యార్థులకు ఏ క్రీడల్లో ఆసక్తి ఉందో తెలుసుకొని వారు ఆ క్రీడల్లో రాణించేందుకు కృషి చేయడం గర్వించదగ్గ విషయం.కరస్పాండెంట్ మాధవీ లత తో పారు సిబ్బంది ఓపిగ్గా విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా చేయడంతో అన్ని రంగాలు తెలుసుకునేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపిస్తున్నారు.తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు విద్యతో పాటు అన్ని రంగాల్లో నిస్తాతులుగా కావడం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల యాజమాన్యానికి అనుగుణంగా కొచ్ లు గౌస్,బిలాల్ లు విద్యార్థులకు క్రీడలు నేర్చుకోవడానికి సహాయ పడుతున్నారు.ఈ నేపథ్యంలోనే ఇటీవల జరిగిన తైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించాడు.త్వరలో చండీగఢ్ రాష్ట్రంలోని హర్యానా లోని టవ్ దేవి లాల్ ఇండోర్ స్టేడియం లో జరిగేజతీయ స్థాయి తైక్వాండో పోటీలకు జీవన్ కృష్ణ ఎంపిక కావడం గర్వకారణం.విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న రవీంద్రా పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు.విద్యార్థి జీవన్ కృష్ణ విద్యతో పాటు క్రీడల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అందరూ ఆశీర్వదించండి.

## రాయలసీమ ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఆపండి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 . పల్లె వెలుగు న్యూస్** :రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవం" ను సోమవారం నాడు రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయం, నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. లాయర్ క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఎజియమ్ శివనాగిరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబు ఆంగ్లేయులకు వదిలివేసిన ప్రాంతాన్ని సీడెడ్ జిల్లాలుగా (వదలివేయబడిన / దత్త మండలాలు) పరిగణించిన విషయాన్ని గుర్తు చేసారు. సీడెడ్ అన్న పేరుతో ఒక ప్రాంత ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి పిలవడం ఏ మాత్రం సబబు కాదని చిలుకూరి నారాయణరావు, రాయలసీమ నాయకులు భావించడాన్ని గుర్తుచేసారు. ఆంధ్ర మహాసభలలో భాగంగా నవంబర్ 18, 1928 న నంద్యాలలో జరిగిన దత్తమండల సమావేశలో "రాయలసీమ" నామకరణం జరిన తీరును వివరించారు. దాస్య భావనికి సాంకేతికంగా ఉన్న జిల్లాలకు ఆత్మగౌరవ సూచికగా "రాయలసీమ నామకరణం" జరిగి నేటికి 96 సంవత్సరాలైనా, రాయలసీమ ఆత్మగౌరవానికి భంగం కలిగించే ప్రభుత్వ చర్యలు నేటికి కొనసాగుతుండటాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది.రాయలసీమలో ఏర్పాటుచేసిన కార్యాలయాల తరలింపును తక్షణమే ఆపాలని, రాయలసీమలో హైకోర్టు, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని, కృష్ణా తుంగభద్ర, పెన్నా నదులు, రాయలసీమలోని వాగుల, వంకల నీటి సంరక్షణకు సాగునీటి బడ్జెట్లో 42 శాతం నిధులు కేటాయించాలని, ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు తదితర నిర్మాణాలను చేపట్టాలని, నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కలెక్టరేట్ ను తక్షణమే తరలించి రాయలసీమ గౌరవ ప్రతీక అయిన నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానం పరిరక్షణ చేపట్టాలని, శుష్క వాగ్ధానాలతో రాయలసీమను మభ్యపరిచే కార్యక్రమాలుకు అంతం పలకాలని సమావేశం డిమాండ్ చేసింది. రాయలసీమ ఆత్మగౌరవానికి విఘాతం కలిగించే ప్రభుత్వ చర్యలను నిలువరించడంలో రాయలసీమ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు క్రియాశీలక పాత్ర వహించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి,



మహమ్మద్ పర్వేజ్, మాజీ సర్పంచ్ రామగోపాల్ రెడ్డి, పట్నం రాముడు, జాతీయ బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్ సంఘం సెక్రటరీ సంజీవరాయుడు, మహేశ్వరరెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, సౌదాగర్ ఖాసీం మియా, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, కొమ్మా శ్రీహరి, నిట్టూరు సుధాకర్ రావు, క్రిష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి







**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 . పల్లె వెలుగు న్యూస్** సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలో 8 సచివాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షల హౌసింగ్ లోన్లు ఇవ్వాలని ఇల్లు లేని వారితో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించేందుకు 1,80,000 ఇస్తానని చెప్పి నివాసాలకు అనుగుణంగా లేని స్థలాలు కేటాయించడం వల్ల ఇప్పటికే ఆ ప్రాంతంలో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకోలేదు ఇప్పుడు వచ్చిన రాష్ట్ర హామీ ఇచ్చిన ప్రకారము పట్టణంలో నివాసయోగ్యంగా ఉండే స్థలాలలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్లు ఇవ్వాలని అన్నారు ఎందుకంటే నిర్మాణానికి అవసరమైన ముడి సరుకులు విపరీతంగా పెరిగినాయి స్టీల్ గాని ఇసుక కంకర సిమెంటు ఇలా అనేక రకమైన ముడి సరుకులు పెరగడం జరిగింది కనుక రాష్ట్ర ప్రభుత్వము పట్టణానికి దగ్గరలోనే పేదలకు ఇంటి స్థలాలు చూపించాలని అన్నారు పేదలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.పట్టణములోని ముల్లన్ పేట సచివాలయం లో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఆదర్శనగర్ సచివాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. సలీం నగర్ సచివాలయంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. నందమూరి నగర్ సచివాలయంలో శాఖ కార్యదర్శి హుస్సేన్నా ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. బయటిపేట సచివాలయంలో సిపిఐ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శి సాల మద్దిలేటి. మద్దయ్య ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. నడిగడ్డ సచివాలయంలో శాఖ కార్యదర్శి డప్పు ఖలీల్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. చాంద్ బాడ సచివాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది వైయస్సార్ నగర్ సచివాలయంలో నాయక్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగింది. అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు

.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు. నారాయణమ్మ చాంద్ బాషా మా భాష టెంకాయల భాష ఈశ్వర్ కళ్యాణ్ దానెల్ నాగరాజు సుబ్బరాయుడు కాశీం తోపాటు ఇల్లు లేని పేదలు 300 మంది పాల్గొనడం జరిగింది .

# కొలనుభారతి పురోహితుడికి ఇదేం పాడుబద్ధి

**-ఆలయ ప్రాంగణంలోనే సిగరెట్లు తాగుతున్న వైనం**
**-సమయానికి రాకపోతే అమ్మవారి దర్శనం నో**
**-భక్తుల పట్ల పురోహితుడి దురుసు ప్రవర్తన**
**-పురోహితులు, సిబ్బందిపై మండిపడుతున్న భక్తులు**
**-విదుల్లోనుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్న భక్తులు**

**కొత్తపల్లి: నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** మనం ఏ ఆలయానికి వెళ్లిన దేవతామూర్తులను దర్శించుకోవాలంటే ఆలయంలో పురోహితులు భక్తి శ్రద్ధలతో మంత్రోశ్చరణ చేసి భక్తులచే పూజలు చేయిస్తారు. అందుకు విరుద్ధంగా రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి క్షేత్రంగా వీరాజిల్లుతున్న కొలనుభారతి దేవి ఆలయ పురోహితులు ప్రవర్తించడం భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అమ్మవారి క్షేత్రప్రాంగణంలోనే దూమపానం చేస్తున్న వైనం నెలకొంది. ఇదెంటని ప్రశ్నించిన భక్తులపై దురుసుగా ప్రవర్తించడం క్షేత్ర పవిత్రతకే భంగం కలిగించేలా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్ర ప్రాంగణంలో ఆలయ సిబ్బందితో కలసి పురోహితు సిగరేట్ త్రాగుతు భక్తుల కంట పడ్డాడు వారు అయ్యగారు మీకిదేం పాడుబుద్ధి అని ప్రశ్నిస్తే మీరు ఎవరికైన చెప్పుకోపోండి నన్ను ఎవ్వరు ఏం చేయలేరు అంటూ దురుసుగా ప్రవర్తించిన సంఘటన చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూరుకు చెందిన కొంత మంది భక్తులు ఆదివారం మధ్యాహనం 12.25 గంటలకు కొలనుభారతి దేవి అమ్మవారిని దర్శించేందకు ఆక్కడికి వచ్చారు. అయితే ఆ సమయానికే



అక్కడున్న ఆలయ పురోహితుడు చక్రపాణి శర్మ ఆలయ తలుపులు మూసివేశాడు. అయితే భక్తులు పురోహితుడిని చాలా దూరం నుంచి అమ్మవారిని దర్శించుకొనేందకు వచ్చాము అన్నారు. అమ్మవారికి చీరే. సారే సమర్పించాలని పురోహితుడిని తలుపు తెరవాలని బ్రతిమాలారు. దీంతో కోపోద్రేకుడైన పురోహితుడు చక్రపాణి శర్మ సమయానికి వస్తేనే అమ్మవారి దర్శనం లబిస్తుందని లేకుండా లేదని దురుసుగా వ్యవహరించాడు. మేము గుండె సంబంధిత ఆపరేషన్ చేసుకున్నాము. బీపీ, షుగర్లు ఉన్నాయి సమయానికి తినాలంటూ భక్తులపై ఆవేశ పడ్డాడు. ఎట్టకేలకు భక్తులు బ్రతిమాలడంతో గుడితలుపు తీసి ఒకే ఒక్క నిమిషంలో మంత్రాలు చదివి పూజను మమ అనిపించాడు. దీంతో పాటు చీర ఒక్కటే ఇస్తే సరిపోదని రూ.501 చెల్లించుకోవాలని డిమాండ్ చేశాడు. చేసేది ఏమిలేక భక్తులు రుసుము చెల్లించి అమ్మవారిని దర్శించుకున్నారు. గర్భగుడిలో సుదిటిన కుంకుమ కూడా లేకుండా అమ్మవారికి పూజచేయడం ఎంటని అనుకుంటూ భక్తులు సప్తశివాలయాలను దర్శించుకొని వచ్చే



సరిగి క్షేత్రంలోని ఓ గదిలో పురోహితులు కుర్చిపై కూర్చోని సిబ్బందిలో ఒకతను క్రింద కూర్చోని దర్జాగా క్షేత్ర పవిత్రను బ్రష్టుపట్టించేలా సిగరేట్ తాగుతూ భక్తుల కంట పడ్డారు. క్షేత్ర పవిత్రను కాపాడాల్సిన పురోహితుడే ఇంతటి అపచారానికి పాల్పడడమెంటని అనుకుంటూ ఇది కాస్తా సదరు భక్తులు సెల్ ఫోన్లో క్లిక్మనిపించారు. ఇలాంటి పురోహితుడు, సిబ్బందిపై దేవాదాయ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోని ఇద్దరిని విధులనుంచి తొలగించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఆలయ ఈఓ రామలింగారెడ్డిని వివరణ కోరగా ఇలాంటి పనులను ఆలయ ప్రాంగణంలో చేయడం తప్పుగా పరిగణిస్తామన్నారు. ఇటువంటి ఆపచారాలను ఉపేక్షించేది లేదని ఇద్దరిపై విచారణ జరిపి నోటీసులు జారి చేసి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. మరళ ఇటువంటి తప్పిదాలు జరగకుండా చూసుకుంటామని చెప్పారు.

# ఇందిరాగాంధీ 107వ జయంతి ఘనంగా నిర్వహించండి

## -లక్ష్మీ నరసింహ యాదవ్



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. పల్లె వెలుగు న్యూస్** నవంబర్ 19 జాతీయ సమైక్యత దినోత్సవం నియోజకవర్గ సమన్వయకర్తలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీనంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.ఉక్కు మహిళ భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రి దేశ సమైక్యత సమగ్రత కాపాడుట కోసం తన చివరి రక్తబొట్టు వరకు పోరాడిన మహా యోధురాలు ఇందిరాగాంధీ 107 వ జయంతి సందర్భంగా నంద్యాల పార్లమెంట్ లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ నియోజకవర్గ సమన్వయకర్తలను కాంగ్రెస్ పార్టీ నాయకులను అభిమానులను కోరడం జరిగింది.

# రాష్టస్థాయి పోటీలకు నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లా చెస్ సంఘం



ఆధ్వర్యంలో సంజీవ్ నగర్ లో ఉన్న శ్రీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో

12 వేరు వేరు వయస్సు విభాగాలలో జిల్లా చదరంగం జట్ల ఎంపిక కోసం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం లో జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్ఞాపికలు, పతకాలు అందజేశారు.ఎంపికైన జట్లు డిసెంబర్ 12వ తేదీన నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించారు. డిసెంబర్ 12వ తేదీ నంద్యాలలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో నిర్వహిస్తున్నామని జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ రామ సుబ్బారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎంఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మునిశేఖర్,టోర్నమెంట్ ఆర్గనైజర్ రాజా రమేష్ చక్రవర్తి,

ఆర్బిటర్ సుజాత, మణికుమార్

వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు,సుబ్బు, ప్రవీణ్ కుమార్,క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వివిధ వయసు కేటగిరీలలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు:

నశ్రీన్ ,మోక్షజ్ఞ, చర్విక్ సింహ రెడ్డి,అనిరుద్,శాలిని, హారికా, షణ్ముఖ,నసీబ్,లక్ష్మీ శశిధర్, హర్షిత్

# అర్జీదారులు సంతృప్తి పడేలా సమస్యలు పరిష్కరించాలి.



## అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి.

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** ఫిర్యాదుదారులు సంతృప్తి పడేలా సమస్యలు పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 29 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అదనపు కమిషనర్ కి వినతి పత్రాలు సమర్పించారు. అందులో ముఖ్యంగా వీధుల్లో చెత్త తొలగించాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, టిడ్కో ఇండ్లు ఇప్పించాలని, డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని, మా కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇందుకు స్పందించిన అదనపు కమిషనర్ వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి,



హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యనిర్వహణాధికారివారి బాధ్యతల స్వీకరణ



**శ్రీశైలం నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా నియమితులైన శ్రీ ఎస్.ఎస్.చంద్రశేఖర ఆజాద్ (18.11.2024) ఉదయం పరిపాలనాభవనములో అధికార బాధ్యతలను స్వీకరించారు.

ఇంఛార్జి కార్యనిర్వహణాధికారి శ్రీ ఈ. చంద్రశేఖరరెడ్డి నుండి వీరు అధికార బాధ్యతలను స్వీకరించడం జరిగింది.

కాగా అధికార బాధ్యతల స్వీకరణకు ముందు వారు ఆలయములో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు విభాగాధిపతులు, సిబ్బంది నూతన కార్యనిర్వహణాధికారివారికి శుభాభినందలు తెలియజేశారు.

అనంతరం కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ శ్రీస్వామిఅమ్మవార్ల అనుగ్రహంతో తనకు కార్యనిర్వహణాధికారివారిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించిందన్నారు.

శ్రీ స్వామిఅమ్మవార్లను సేవించుకునే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు.

కార్యనిర్వహణాధికారిగా అటు స్వామిఅమ్మవార్లను, ఇటు భక్తులను సేవించుకునే అవకాశం తనకు లభించిందన్నారు.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు, గౌరవ దేవదాయశాఖామాత్యులు, స్థానిక గౌరవ శాసనసభ్యుల వారు శ్రీశైలక్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేయాలనే ప్రగాఢ సంకల్పంతో ఉన్నారన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైలక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో వారు ఉన్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

వారి సూచనలతో మరియు ఉన్నతాధికారులు, దేవస్థానం సిబ్బంది సహకారముతో

శ్రీశైలక్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ముఖ్యంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ ఆగమశాస్త్రాలను అనుసరించి సంప్రదాయబద్ధంగా నిర్వహింపజేసేందుకు అర్చకస్వాములు, వేదపండితుల సహకారంతో కృషి చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా. వారికి సౌకర్యవంతమైన దర్శనాలను కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

శ్రీశైలక్షేత్ర సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగుతుందని



అన్నారు

సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా గో సంరక్షణ, ధర్మప్రచారం మొదలైన కార్యక్రమాలను మరింతగా చేపట్టనున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

ముఖ్యంగా చెంచుగూడెములకు దేవస్థానం ధర్మప్రచార రథాన్ని పంపి, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవాలను జరిపించడం జరుగుతుందన్నారు.

అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రసుందరీకరణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సిబ్బంది అందరు కూడా జవాబుదారితనంతో పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ దేవస్థానం అభివృద్ధికి పాటుపడాలన్నారు.

# పకృతి వ్యవసాయం తోనే ఆరోగ్యం



**కొత్తపల్లి: నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసు దగ్గర మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులైన (ఆకుకూరలు గోంగూర ,చుక్కకూర, పాలకూర ,తోటకూర ,కూరగాయలు , బెండకాయలు ,బీరకాయలు , చిక్కుడుకాయలు , వంకాయలు , సొరకాయాలు ,మాటికెలు) ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యం తో పండించిన ఆకుకూరలు కూరగాయలు తినటం వల్ల ఆరోగ్యంగా వుండవచ్చని తెలియచేయటం జరిగింది మరియు రసాయన రహిత ఆహార కూరగాయల వల్ల మంచి ఆరోగ్యం కలుగుతుందని, మార్కెట్లో రసాయన రహిత కూరగాయలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు.కార్యక్రమంలో ఏపీఎం యూనిట్ ఇన్చార్జి రాజునాయక్, స్వామినాయక్ ఐసీఆర్పీ లు లింగస్వామి,మల్లునాయక్ ,ఈశ్వరమ్మ , మాషమ్మ,లింగమ్మ,, గువమ్మ హాజరు కావడం జరిగింది.

# సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ బేస్డ్ అటెండెన్స్ ఆధారంగానే జీతభత్యాలు




## -పనితీరు మెరుగుపరుచుకుని అన్ని పారామీటర్లలో నిర్దేశించిన లక్ష్యంపై దృష్టి సారించండి

## -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 .పల్లె వెలుగు న్యూస్** ):ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ బేస్డ్ అటెండెన్స్ ఆధారంగానే జీతాల చెల్లింపుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ, ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో పలు అభివృద్ధి అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రజలకు పారదర్శకంగా, సమర్ధవంతంగా, నిర్ణీత కాల పరిమితిలోగా సర్వీసులు అందించే నేపథ్యంలో... సంబంధిత సచివాలయ ఉద్యోగుల ఫేషియల్ రికగ్నిషన్ బేస్డ్ అటెండెన్స్ ఆధారంగానే జీతాల చెల్లింపుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్యాండ్ మేనేజ్మెంట్, ఎన్పీసీఐ యాక్టివేషన్, అపార్ ఐడి జనరేషన్, హౌస్ హోల్డ్ ఇమేజ్ జియో ట్యాగింగ్ సర్వే తదితర పారామీటర్లలో వెనకబడి వున్నారని పనితీరు మెరుగుపరుచుకుని నిర్దేశించిన లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్పిసిఐ.అధికారిక వెబ్సైట్ లో బ్యాంకు ఖాతా ఆధార్ సీడింగ్ కు సంబంధించి జిల్లాలో 1,96,446 మంది లబ్ధిదారుల జాబితా పెండింగ్ లో ఉందని పోస్టల్ సహకారం తీసుకొని సచివాలయ పరిధిలో సంబంధిత ఫారాలు, ఆధార్ కార్డ్ని బ్యాంక్ ఖాతాతో లింక్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. హౌస్ హోల్డ్ ఇమేజ్ జియో ట్యాగింగ్ సర్వే 35 శాతం పెండింగ్ లో వుందని తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియను కూడా వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇంకా 18 వేల మంది విద్యార్థుల పుట్టిన తేదీ వివరాలను పొందుపరచాల్సి ఉందని ఇందుకు సంబంధించి పుట్టిన తేదీ సర్టిఫికెట్ల జారీకి తాసిల్దార్లు, ఆర్డీఓలు అవసరమైన డాక్యుమెంట్లు తెప్పించుకొని ధృవపత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్




ఆదేశించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు అడిగిన ప్రశ్నలకు అర్థవంతమైన సమాధానాలతో నివేదికలు అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 21న నిర్వహించే కిషోర్ వికాస బాలికల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి ట్రైనర్లు పాల్గొని తద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన 1026 సి.సి. రోడ్ల నిర్మాణ పనుల్లో భాగంగా 700 పనులు ప్రారంభించి 70 పనులు పూర్తి చేశారన్నారు. ఆళ్లగడ్డ, బేతంచెర్ల, కొలిమిగుండ్ల, నందికొట్కూరు, సంజామల మండలాలలో ఇంకా రహదారుల పనులు ప్రారంభించలేదని వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రారంభించిన సిసి రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి సిబ్బంది పేలవమైన పనితీరు ప్రదర్శిస్తున్నారని జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి క్రమశిక్షణా చర్యలు గైకొనాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఏపీ మోడల్ స్కూల్ అవుకు విద్యార్థుల పరిశ్రమ సందర్శన

**అవుకు :** ఆవుకు మండలంలోని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు చదువుతున్నటువంటి తొమ్మిదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా అవుకులో గల సబ్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్వేర్ కి సంబంధించినటువంటి విషయాలను తెలుసుకోవడం జరిగింది. అవుకు ఏఈ పకీరయ్య సార్ విద్యుత్ యొక్క సరఫరాను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.హేమీమా, వైస్ ప్రిన్సిపాల్ కే. మునీంద్ర, కే. రమణ, వృత్తి విద్య ఉపాధ్యాయుడు నరేంద్ర పాల్గొనడం జరిగింది.



# ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ ఆత్మకూరు డివిజన్ అధ్యక్షునిగా ఎం అనిల్ కుమార్,





**అటవీ శాఖలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి, నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షునిగా గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా**


**ఆత్మకూరు నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ ఆత్మకూరు డివిజన్ అధ్యక్షుడిగా ముక్కిళ్ళపాటి అనిల్ కుమార్‌ని ఎంపిక పట్ల పలువురు ప్రముఖులు ఉద్యోగులు అభిమానులు శ్రేయోభిలాషులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు, సోమవారం ఏపీ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు కు పలువురు పూలమాలలతో శాలువలతో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, అటవీ శాఖలో తోటి ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా నిలిచి నేడు అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఘనవిజయం సాధించిన ముక్కిళ్లపాటి అనిల్ కుమార్, తోపాటు వైస్ ప్రెసిడెంట్ గా సయ్యద్ సాహెబ్ పీరా, సెక్రెటరీగా తాహిర్, ఆర్గనైజర్ సెక్రటరీగా కావేరి, జాయింట్ సెక్రటరీగా కుమార్, ట్రెజరర్ గా ఎస్.కె అబిద తో పాటు నూతన అసోసియేషన్ కార్యవర్గం ఎంపిక కావడం పట్ల పలువురు అభిమానులు తోటి ఉద్యోగులు రాష్ట్ర ఏపీ ఫారెస్ట్ అసోసియేషన్ నాయకులకు నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు ముక్కిళ్లపాటి అనిల్ కుమార్‌లి మాట్లాడుతూ.... అటవీ శాఖలో తోటి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగాకృషి చేస్తాననిఅన్నారు నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షునిగా గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అని తెలిపారు ఆత్మకూరు డివిజన్ అసోసియేషన్ ఎన్నికల్లో నన్ను గెలిపించిన ఉద్యోగుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు అటవీ శాఖలో ఎన్నో సమస్యలు ఎదుర్కొని నేడు తోటి ఉద్యోగులతో సమానంగా ఉంటూ అటవీ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా నా సేవలు అందిస్తానని వివరించారు అటవీ శాఖలోనే అసోసియేషన్ అధ్యక్షుడిగా నేటి నుంచి ఉద్యోగులకు అందరికీ అందుబాటులో ఉంటానని ఏవైనా ఉద్యోగుల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు అటవీ శాఖలో ఓ చరిత్రను తిరగరాసి నాతోటి ఉద్యోగులకు ప్రముఖులకు అటవీ శాఖ రాష్ట్ర ఉన్నత అధికారులకు పేరు పేరున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు,

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు గ్రామంలో సోమవారం మేకల మేత కోసం పొలంలో ఆకులు కోస్తుండగా ప్రమదుశాత్తు విద్యుత్ తీగలపై కొమ్మలు పడడంతో విద్యుత్ షాక్ తో ఓబయ్య ఉరఫ్, యోబు ట37ఊ అక్కడికక్కడే మృతి చెందారు. వెంటనే స్థానికులు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## సంగమేశ్వరంలో గంగాదేవికి పూజలు



**కొత్తపల్లి: నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** కార్తీక మాసంలో భాగంగా భక్తులు సోమవారం సంగమేశ్వరంలో గంగాదేవికి పూజలు నిర్వహించారు. ముందుగా కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ఉమామహేశ్వరాలయంలోని శివలింగానికి కృష్ణాజలాలతో అభిషేకం,కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతీ వంటి విశేష పూజలు చేసుకున్నారు. అదేవిధంగా ఎగువ పుష్కర ఘాట్వద్ద ఉన్న గంగాదేవికి కార్తీక మూడవ సోమవారం సూర్యాస్తమయ సమయంలో దీపోత్సవ కార్యక్రమాన్ని మహిళలు జరుపుకొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**పల్లె వెలుగు న్యూస్ - వెలుగోడు :** వెలుగోడు పట్టణంలోని 108 బూత్ పాత బస్టాండ్ సమీపంలో శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తమ పేర్లను సభ్యులుగా నమోదు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సయ్యద్ సిద్ధిక్ అహ్మద్, మిద్దె రెహమాన్, పోలూరు రెహమాన్, హాఫిజ్ గఫూర్ , తదితరులు పాల్గొన్నారు.



## అనుమతుల్లేని మరబోట్లు తిప్పకూడదు

**కొత్తపల్లి: నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్**

కృష్ణానదిలో అనుమతుల్లేకుండా మరబోట్లు తిప్పకూడదని ఎస్ఐ కేశవ సోమవారం తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా తెలంగాణలోని సోమశిల నుంచి కృష్ణానదిపై సంగమేశ్వరం ఆలయం వరకు మరబోట్లలో భక్తులను అధిక ధరలకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇందులో అటు తెలంగాణ వారుగాని, ఇటు ఆంధ్రబోటు నిర్వహకులుగాని అనుమతులు లేకుండా మరబోట్లలో భక్తులను తరలిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవ్వరుకూడ నిబంధనలు అతిక్రమించి మరబోట్లలో ప్రజారవాణ చేయకూడదని వివరించారు.

## ప్రారంభమైన పంట కోతలు

### ఆశాజనకంగా వరి దిగుబడి

### ఏవో పవన్ కుమార్.



**వెలుగోడు నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** వెలుగోడు మండలం వెలుగోడు గ్రామంలో ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో వరి పొలంలో పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు మండలంలో జోరుగా కొనసాగుతున్నాయి అని వరి సరాసరి దిగుబడి ఆశాజనకంగా ఉందన్నారు. మండలంలో ఈ ఏడాది రైతులు విస్తారంగా వరిసాగు చేశారన్నారు. వెలుగోడు రిజర్వాయర్ మరియు పంట చెరువులలో నీరు పుష్కలంగా ఉండడం, అలాగే భూగర్భ జలాలు అందుబాటులోకి రావడంతో బోర్లులో నీరు ఉబికి రావడంతో సాగునీరు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఈఏడాది సాధారణ విస్తీర్ణం 8500 ఎకరాల్లో గాను 8720 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని వేసిన పంటలు చేతికి రావడంతో కోతలు మొదలయ్యాయి అన్నారు. వరి పంట నష్టపరిహారాలు చెల్లింపుకు, పంట దిగుబడులను పసిగట్టేందుకు ఈ ప్రయోగాలు ఉపయోగపడనున్నాయి అని ఆయన తెలిపారు.

పొలంలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని పంటను ఇందుకు ప్రామాణికంగా తీసుకుని ఇందులోని పంటను కోసి పంట పనలను బయటకు తెచ్చి వేరుగా వేస్తారు. ఈపనలను కొట్టిస్తారు. ఈవిధంగా చేశాక పంటను తూర్పారబట్టి విత్తనాలను, వరి గడ్డిని వేరుచేస్తారు. ఎకరా విస్దీర్ణంలోని 162 చదరపు మీటర్లలో దిగుబడిని లెక్కించి బస్తాలలోని పంట నిల్వ ఆధారంగా సరాసరి పంట దిగుబడి నిర్ణయిస్తామన్నారు.

వెలుగోడు గ్రామంలోని రైతు తెలుగు శేషాద్రి సర్వే నంబర్ 117/1 వరి పంట 5%శ%5 చదరపు మీటర్లు 16.92 కేజీలు దిగుబడి రాగా ఎకరానికి 37 బస్తాలు (75 కేజీల) దిగుబడిని అంచనా వేయడమైనది.

ఈ ఏడాది వరి దిగుబడులు చాలా ఆశాజనకంగా ఉన్నాయని ఏవో పవన్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ వెంకట శివ నాగమణి పసల బీమా ఏజెంట్ ఖలీల్ అహ్మద్, తలారులు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని రైతులు వినియోగించుకోవాలి :

**ప్యాపిలి నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** రైతులకు, రైతు సేవ కేంద్రం సిబ్బందికి డోన్ ఏడిఏ పి. అశోక్ వర్ధన్ రెడ్డి సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును పట్టణం లోని స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది రైతులందరు కూడా ఈ సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని అన్ని రకాల సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు . అలాగే రైతు సేవ కేంద్రం సిబ్బంది కూడా సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహనతో ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి రాజేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## మరుగుదొడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టండి

**-సామూహిక మరుగుదొడ్ల పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 .పల్లె వెలుగు న్యూస్** :ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల భవనాల్లో ఉన్న మరుగుదొడ్లపై ప్రత్యేక శ్రద్ధ పేట్టి మరమ్మతులు చేయించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టడంతో పాటు పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్ల లో ఉన్న టాయిలెట్ల పై శ్రద్ధ పెట్టి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్వహణను సక్రమంగా చేపట్టి పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో మూడు ఉత్తమ మరుగుదొడ్లను ఎంపిక చేసి ఉత్తమ పారిశుద్ధ కార్మికులను గుర్తించి అవార్డులు బహూకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, తన ఆకస్మిక పర్యటనల్లో మరుగుదొడ్ల నిర్వహణను పర్యవేక్షిస్తానని ఇందుకు సంబంధించి నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా మరుగుదొడ్ల మరమ్మత్తులను, నిర్వహణను పక్కాగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ మరుగుదొడ్ల మరమ్మతుల కార్యాచరణ ప్రణాళికలో చేపట్టాల్సిన అంశాలపై వివరించారు.

## 900మంది విద్యార్థులకు దాహర్తి తీర్చిన పూర్వ విద్యార్థులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18 .పల్లె వెలుగు న్యూస్** తాము చదివిన హై స్కూల్ విద్యార్థులకు దాహార్తి తీర్చాలని తలంచి తమకు తోచిన విధంగా అనుకున్నదే తడవుగా నిర్ణయించుకొని వెంటనే రెండు లక్షల రూపాయలతో వైపిపిఎం ప్రభుత్వ హై స్కూల్లో జలశుద్ధి వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. సోమవారం నాడు జిల్లా రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ రిటైర్డ్ వ్యవసాయ అధికారి లక్కిరెడ్డి కైలాసనాద్ రెడ్డి సీనియర్ న్యాయవాది అశ్వర్థ రెడ్డి జలశుద్ధి వాటర్ ట్యాంక్ ను ఘనంగా ప్రారంభించారు. అంతకుముందు అక్కడికి చేరుకున్న వారికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య విద్యార్థినీ విద్యార్థులు డబ్బులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు, ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తాము చదువుకున్న హై స్కూల్ కు హితోదికంగా విద్యార్థులకు అవసరాలకు అనుగుణంగా ఉండే విధంగా చేయాలని తలచి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వీర రాఘవయ్యను సంప్రదించామని 900 మంది విద్యార్థులకు త్రాగునీరు సమస్య ఉందని తెలపడంతో సమస్యను తీర్చాలని తలంచి తాము మంచినీరు జలశుద్ధి వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకొని శాశ్వతంగా 2 లక్షల రూపాయలతో ట్యాంకులను ఏర్పాటు చేసినట్లు వారన్నారు ఈ హైస్కూల్లో ఎంతోమంది విద్యార్థులు చదివి ఎన్నో ఉన్నత పదవులను అలంకరించారని అందులో తాము కూడా అందులో భాగంగా తాము చదివిన హైస్కూల్ కు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే కార్యక్రమం చేయాలని తలంచి ఏర్పాటు చేశామన్నారు విద్యార్థులు అందరూ తమ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో విద్యార్థులను ఇక్కడ చేర్పించారని విద్యార్థులు అందరూ మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు హై స్కూల్ కు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు అన్నారు చదివిన హైస్కూల్లో మరవరాదని నాడు ఎలాంటి సదుపాయాలు లేని రోజుల్లో ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలతోనే శ్రద్ధతో భక్తితో వారి ఆశయాలను తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చామని విద్యార్థులు కూడా ఒక ఆశయంతో చదివితే ఆశయాలు నెరవేర్చుకోవచ్చని తెలిపారు ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య మాట్లాడుతూ అడిగిన వెంటనే హై స్కూల్ కు రెండు లక్షల రూపాయలతో నిర్మించిన జలశుద్ధి వాటర్ ట్యాంక్ ను విద్యార్థులకు దాహత్తిని తీర్చినందుకు రిటైర్డ్ జిల్లా జడ్జి శివప్రసాద్ రిటైర్డ్ వ్యవసాయ అధికారి కైలాష్ నాదరెడ్డి సీనియర్ న్యాయవాది అశ్వర్థరెడ్డి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుగంగ నీటి సరఫరాకు అంతరాయం.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 18 .పల్లె వెలుగు న్యూస్** తిరుపతి నగరానికి నీటి సరఫరా చేసే తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ మెయింటెనెన్స్ వలన మంగళవారం నగరంలోని కొన్ని వార్డుల్లో త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళం పంపింగ్ స్టేషన్ నుండి మంగళం ఫిల్టరేషన్ ప్లాంట్స్ వరకు గల 1200 యం.యం.డయా పంపింగ్ మెయిన్ నందు ఆర్టీసీ డిపో దగ్గరలో పైపులైను డ్యామేజి అయ్యిందని తెలిపారు. ఈ పైప్లైన్ మార్పించు పనిని చేపట్టుచున్నందున నగర ప్రజలకు 19 వ తేదీ మంగళవారం నగరంలోని ఒకటవ వార్డు నుండి 22 వరకు, 40 నుండి 50 వరకు, 25, 26, 27, 33, 34 వార్డుల్లో నీటి సరఫరాకు అంతరాయము కలుగుతుందని తెలిపారు. పైప్ లైన్ మరమ్మతులు కారణంగా ఈ అంతరాయం కలుగుతున్నదని ప్రజలు సహకరించాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో కోరారు.





# సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే

**కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్.వర్మ**

**జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా 1,235 మంది దివ్యంగులకు రూ.1.73 కోట్ల విలువచేసే 2,189 రకాల సహాయ ఉపకరణాల మంజూరు**

**జమ్మలమడుగు నియోజకవర్గంకు సంబంధించి 585 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన ముఖ్య అతిథులు**

**కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 18పల్లె వెలుగు న్యూస్** సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే అని గుర్తించిన భారత ప్రభుత్వం.. దివ్యంగుల అభివృద్ధి, పునరావాస సేవలతో పాటు.. సాధికారత కోసం పాటుపడుతోందని.. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్. వర్మ పేర్కొన్నారు. అధికారిత షివిర్" కార్యక్రమంలో భాగంగా.. సోమవారం జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రంలోని నానుబాల ఎల్లప్ప ఫంక్షన్ హాలులో.. ఎడిఐపి ప్రత్యేక పథకం ద్వారా.. అలింకో సంస్థ సౌజన్యంతో నాణ్యమైన ఉపకరణాల పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ సి. ఆదినారాయణ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరు కాగా... వర్చువల్ ద్వారా..



కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్.వర్మ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్. వర్మ మాట్లాడుతూ.. సామాజిక సాధికారిత శివిర్ కి విచ్చేసిన మీ అందరితో మాట్లాడడం చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజంలో దివ్యంగులు కూడా.. ఒకరుగా ఉండాలన్న.. సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా తీసుకురావడం గర్వించదగ్గ విషయం అన్నారు. మూడేళ్ళ క్రితం వైఎస్ఆర్ కడప జిల్లా యంత్రాంగం సహకారంతో దివ్యంగులకు అవసరాన్ని గుర్తించి అవసరమైన వారందరికీ ఉపకరణాలను అందించడం జరిగిందన్నారు.

దివ్యాంగులు మన సోదరులు వారి జీవితాలను స్వతంత్రులుగా చేయడం, వారిని గౌరవంగా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో పేదలు, రైతులు, మహిళల సాధికారితతో పాటు దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. 'సుగమ్య భారత్' ద్వారా దేశంలోని 35 అంతర్జాతీయ, 55 డొమెస్టిక్విమానాశ్రయాల్లో, 709 రైల్వే స్టేషన్లు, 642 బస్టాండ్లలో 29 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రత్యేకంగా.. దివ్యంగులకు సౌకర్యాలు, సదుపాయాలు సమకూర్చడం జరిగిందన్నారు. దేశంలోని 2.60 లక్షల మంది దివ్యంగ విద్యార్థుల కోసం 879 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. దివ్యంగుల పునరావాసం కోసం 830 కోట్లు ఖర్చుచేయడంజరిగిందన్నారు.

దివ్యంగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా 1,49,000 మందికి శిక్షణ ఇచ్చి రూ.147 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా 1. 13 కోట్ల యూపీఐ డి కార్డులను జారి చేయడం జరిగిందన్నారు. పారా ఒలింపిక్స్ కొరకు దివ్యంగులను ప్రోత్సహిస్తున్నామన్నారు ఏ ఎల్ ఐ ఎం సి ఓ ఆద్వర్యంలో ఇప్పటికీ 17 వేల శిబిరాలు ఏర్పాటు చేసి నాణ్యమైన సహాయ ఉపకరణాలను అందివ్వడంజరుగుతోందన్నారు. గతంలో 80% కంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి మాత్రమే మోటోరైస్డ్ ట్రై సైక్కిళ్ళు అందించడం జరిగేదని... ప్రస్తుతం దాన్ని 40% కు తగ్గించడం జరిగిందన్నారు. దివ్యంగులకు ప్రధానమంత్రి ప్రభుత్వంలో పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు.

దివ్యంగుల అభివృద్ధి కోసం ఇంకా ఏదైనా మంచి చేయవచ్చో.. ఆలోచించి కార్యాచరణచేపడతామన్నారు. జవాబుదారీ నాయకత్వాన్ని అందించిన ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, సంతృప్త స్థాయిలో సంక్షేమ ఫలాలను అందించి.. వారి జీవన విధానాన్ని వికశింపజేయాలన్నారు. అపుడే నాయకత్వం వర్ధిల్లుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు అందుతున్న విద్య, వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మొదలైన అన్ని రకాల సాయాన్ని దివ్యంగులకు కూడా అందివ్వడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే.. బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే ఆలింకో సంస్థ అన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో 1,235 మంది దివ్యంగుల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, ఆలింకో సంస్థ ఔధార్యం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవతో ఈ బృహత్తర మహా కార్యంగా దిగ్విజయం అయిందన్నారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారిని కూడా గుర్తించి సహాయ ఉపకరణాలు అందజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దివ్యంగులకు కొత్త జీవితాన్ని అందిస్తున్న "ఆలింకో" సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. జిల్లాలో ఉన్న దివ్యంగులు అందరూ.. ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో దివ్యంగులు.. ఏ ఒక్కరూ కూడా అసంతృప్తిగా జీవితం గడపకూడదనేదే.. కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. అదే ఆశయంతో ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ సహకారం, ఆలింకో సంస్థ ఔధార్యంతో దివ్యంగులకు సరికొత్త జీవితాన్ని అందించేందుకు ముందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ గొప్ప పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బి.ఎల్.వర్మ వర్చువల్ విధానం ద్వారా పాల్గొనడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దివ్యంగుల అవసరాలను తీర్చతగిన అత్యాధునిక సహాయక పరికరాలు %డ% పునరావాస సేవలను అందించడం జరుగుతోందన్నారు. కాగా.. అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన ఆప్టిమైజ్డ్ వర్క్‌ఫ్లోలు, అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ తయారీ సౌకర్యాలతో అధిక నాణ్యత గల పరికరాలను అలిమ్కో సంస్థ ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశం దివ్యంగుల పాలిట గొప్ప వరం అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క దివ్యంగులు కుడా సహాయ ఉపకరణాలు అందలేదు అనే మాట రాకూడదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, ఆలింకో డిప్యూటీ జీఎం సంజయ్ సింగ్, కడప ఆర్డీవో ఏ. సాయిశ్రీ, డీఈవో మీనాక్షి, డిసేబుల్ శాఖ ఎడి కృష్ణ కిషోర్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.



## అహోబిలం లక్ష్మీ వనంలో వనభోజన మహోత్సవం పాల్గొన మాజీ ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలోని శ్రీ లక్ష్మీ వనంలో సోమవారం వనభోజన మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకొని లక్ష్మీ వనంలోని ఉసిరిక వృక్షం కింద కొలువు తీర్చి విశేష తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ ప్రహ్లాద వరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి పలువురు వైసీపీ నాయకులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కీడంబి వేణుగోపాల్ స్వామి మీడియాతో మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో ఉసిరిక చెట్టు కింద ఇలా వనభోజనం చేయడం వల్ల సకల శుభాలు జరుగుతాయని తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులకు అన్ని కోరికలు నెరవేరుతాయని వివరించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అహోబిలం లక్ష్మీ వనంలో వనభోజన మహోత్సవం పాల్గొన్న భూమా జగత్ రెడ్డి




**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలోని శ్రీ లక్ష్మీ వనంలో సోమవారం వనభోజన మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకొని లక్ష్మీ వనంలోని ఉసిరిక వృక్షం కింద కొలువు తీర్చి విశేష తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ ప్రహ్లాద వరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకులు , భూమా జగత్ వి విఖ్యాత్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కీడంబి వేణుగోపాల్ స్వామి మీడియాతో మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో ఉసిరిక చెట్టు కింద ఇలా వనభోజనం చేయడం వల్ల సకల శుభాలు జరుగుతాయని తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులకు అన్ని కోరికలు నెరవేరుతాయని వివరించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పూదోట మఠం లోని బేతేశ్వర శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహణ

**బేతంచెర్ల నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణం శ్రీ పూదోట లింగావడూత స్వామి వారి ఆశ్రమం ( పూదోట మఠం )నందు, కార్తీక మాస మూడవ సోమవారంను పురస్కరించుకొని,శ్రీ బేతేశ్వర శివలింగానికి మఠం కమిటి ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందం శివ నామ స్మరణంతో,బేతేశ్వర లింగానికి రుద్రాభిషేఖం, పంచామృతాభిషేఖం,కుంకుమార్చన,మహా మంగళ హారతి మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పూజలో దార్మిక సేవా దాత గుండా గోపాల్ దంపతులు, నూకల లక్ష్మీ నారాయణ దంపతులు,మరియు ఆర్య వైశ్య సంఘం నాయకులు కంద గడ్డల మోహన్ రావు,తదితర భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మఠం ఆవరణలో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు.



## వరల్డ్ టూరిజం అవార్డు అందుకున్న మహిళా శిల్పి భువనేశ్వర్ కి సన్మానం



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ విశ్వరూప నగర్ శ్రీశ్రీ శ్రీ కాళికామాత దేవాలయం నందు వెలసిన శ్రీ కపట లింగేశ్వర స్వామి సన్నిధి లో శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారి మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ ఆధ్వర్యంలో సామూహిక కేదారేశ్వర వ్రతం నోములు కార్యక్రమం స్మార్తగమ పండితులు వెంకటజీవేశ్వర్ ఆచార్యులు కేదారేశ్వర వ్రతం నోముల విశిష్టతను వివరిస్తూ నిర్వహించారు ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ ఆచార్యులు అమ్మవారికి ఉదయం అభిషేకము అనంతరం ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా విశ్రాంతి న్యాయమూర్తి శివప్రసాద రావుపాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రవచన కార్యక్రమం నిర్వహించారు మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన వరల్డ్ టూరిజం అవార్డు అందుకున్న మహిళా శిల్పి దురగడ్డ భువనేశ్వర్ కి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు కమిటీ వారు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

## అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ధర్నా




**జూపాడుబంగ్లా నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకుడు రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, స్థలాలు మంజూరు చేయాలి. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ మేరకు పేదలకు ఉచిత ఇసుకనిచ్చి సొంతింటి కలను సాకారం చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పేద లబ్ధిదారులను ఎంపిక చేసి గృహ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. రోడ్లు విద్యుత్ త్రాగునీరు డ్రైనేజీ మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సత్యదీప్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, గ్రామ సచివాలయ కార్యదర్శికు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సోమన్న, వేల్పుల ఏసన్న, టైలర్ నాగన్న,భాష, రంగన్న, పుల్లయ్య, నాగన్న,లోక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### ఎస్ఐ : మధుసూదన్



**ప్యాపిలి నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని ఏనుగుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్యాపిలి ఎస్ఐ మధుసూదన్ తన సిబ్బందితో కలిసి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు భద్రత నియమాలు,100,112,108, బలవన్ మరణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ప్రతి విద్యార్థి కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మురళి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## కార్తీక సోమవారం సందర్భంగా కాసింతల పుణ్యక్షేత్రంలో బందోబస్తు సీఐ చిరంజీవి

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని ఒక్కులా నది ఒడ్డున వెలసిన కాసింతల, పుణ్యక్షేత్రం కార్తిక సోమవారం సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ సిఐ చిరంజీవి ఎస్సై జయప్ప నగీన సిబ్బంది కాశింతల క్షేత్రాన్ని పర్యవేక్షించారు నది పరివాహక ప్రాంతం సందర్భముగా భక్తులకు సూచనలు ఇచ్చారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, బందోబస్తు ఏర్పాటు చేశారు



# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద 1157 మందికి ఆమోదం

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 . పల్లె వెలుగు న్యూస్** హస్త కళాకారులు, చేతివృత్తుల వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని ఈ మేరకు జిల్లాలో నమోదు చేసుకున్న 1157 దరఖాస్తులను ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విశ్వకర్మ యోజన జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జవహర్ బాబు, డి ఆర్ డి ఎ పి డి శ్రీధర్ రెడ్డి, డిపిఓ జమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద హస్తకళ కారులు చేతివృత్తిదారులకు సులభతర రుణాలు మంజూరు చేసి నైపుణ్యం గల శిక్షణ కార్యక్రమాలు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో పరిశీలించి జిల్లా కేంద్రానికి ప్రతిపాదించిన 1157 మంది లబ్ధిదారుల దరఖాస్తులను ఆమోదించామన్నారు. ఇంకా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



# మా పంట పొలాలకు నీరు అందించేది ఎలా!

- "బి" క్లాస్ కాల్వ నుంచి పంట కాల్వ లకు నీరు పారేది ఎలా
- ఆరు మీటర్ల వెడల్పు ఉండవలసిన "బి" క్లాసు కాల్వ నేడు మీటరే..!
- కబ్జాలకు గురువుతున్న పంట కాల్వల స్థలాలు
- అవినీతిలో కూరుకుపోయిన అధికారుల గణం
- తెలిసిన తెలియనట్లు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు
- సమస్యను ఎమ్మెల్యే, కలెక్టర్ దృ నేనుష్టికి తీసుకువెళ్తామంటూ రైతులు ఆగ్రహం.





**పాములపాడు నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు అక్రమాలకు గురైనట్లయితే వెంటనే విచారించి కబ్జా చేసిన వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పలుసార్లు పత్రికాముఖంగా తెలియజేసిన అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పాములపాడు మండల ప్రజలు ఆవేదనను వ్యక్తపరిచారు. వివరాలకు వెళ్తే నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, మండల కేంద్రమైన పాములపాడు లో దాదాపుగా 70 ఎకరాల పుంజి (రెండు కార్ల పంటలు) మరియు కర్రీ (ఆరుతడి పంట) పొలాలు కలవు. ఈ పంట పొలాలకు కర్నూల్ గుంటూరు ప్రధాన కాలువ నుంచి 6 మీటర్లు వెడల్పు గల "బి" క్లాస్ కాల్వ ద్వారా రెండు మీటర్ల వెడల్పు గల పంట కాల్వ నుంచి పొలాలకు నీరు చేరవలసి ఉంది. కానీ నేడు 'బి' క్లాస్ కాల్వ స్థలాలు ఒక మీటర్ కూడా లేదు. అలాగే పంట కాల్వలు పూర్తిగా కనుమరుగైపోయాయని రైతులు ఆవేదనను వెళ్ళబుచ్చారు. ఈ కాల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించి నీరు కిందికి వెళ్ళుటకు చెత్తాచెదాన్ని, చెట్లను, ఇతర వాటిని తొలగించి, పరిశుభ్రం పరచుకోవాల్సిన బాధ్యత లష్కర్ కు ఉంది. అలాగే ఆయన పరిధిలోని తూములను పరిష్కరించుకోవలసిన బాధ్యత వర్క్ ఇన్స్పెక్టర్కు ఉంటుంది. నేడు "బి" క్లాస్ కాల్వలు, పంట కాల్వలు కబ్జాలకు గురవుతున్నాంటూ తహసిల్దార్ కు, లస్కర్కు, వర్క్ ఇన్స్పెక్టర్, ఏఈ కి తెలియజేసిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదనను వెల్లబుచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వలను వెడల్పు చేసి పూడిక తీయాలని, స్థలాలు అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల తక్షణమే ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు.

## సాంకేతిక పరిజ్ఞానం పై పోలీసులు అవగాహన పెంచుకోవాలి





### -కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**కర్నూలు బ్యూరో . నవంబర్ 17 .పల్లె వెలుగు న్యూస్** ):కర్నూలు పోలీసులు టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపీఎస్ తెలిపారు .డ్రోన్ కెమెరాలు ఎగురవేసి ఉపయోగించే పనితీరు సామర్థ్యాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు, దిన్నేదేవరపాడు దగ్గర గల జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో డ్రోన్ టెక్నాలజీ పై , సైబర్ నేరాల టెక్నాలజీ పై 2 రోజుల పాటు 21 మంది పోలీసులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డ్రోన్ టెక్నాలజీ , సైబర్ నేరాల టెక్నాలజీ పై శిక్షణ తీసుకుంటున్న పోలీసులతో సమావేశమై మాట్లాడారు రాబోయే రోజుల్లో కర్నూలు జిల్లా వ్యాప్తంగా 150 మంది ని డ్రోన్ ఆపరేటర్స్ గా తీర్చిదిద్దే విధంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.ఇందులో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశామన్నారు.జన సముహాం, ఊరేగింపులు, పండుగలు , పగలు గస్తీ , ఉత్సవాలలో డ్రోన్ కెమెరా టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చామన్నారు.శాంతి భద్రతలు కాపాడడంలో డ్రోన్ కెమెరాల వినియోగం ను చాలా కీలకం చేస్తామన్నారు. సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం... డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాలను ఎగురవేసే సామర్థ్యంలో జిల్లా పోలీసులను నిష్ణాతులను చేసే ఉద్దేశ్యంతో ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి పోలీసుస్టేషన్ లో 4 గురికి తక్కువగా కాకుండా డ్రోన్ ఎగురవేసే సామర్థ్యాన్ని , డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన తెచ్చేవిధంగా వారిని తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు ప్రసాద్, అబ్దుల్ గౌస్, డిటిసి సిఐ గౌతమి, సైబర్ ల్యాబ్ సి ఐ వేణుగోపాల్ , టెక్నికల్ టీం మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



### -కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**కర్నూలు బ్యూరో . నవంబర్ 17 . పల్లె వెలుగు న్యూస్** ):కర్నూలు, కోత్తపేట కర్నూల్ టు టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 90 ఫిర్యాదు లు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్ ఉన్నారు.

## అహోబిలం క్షేత్రానికి మొబైల్ మెడికల్ సర్వీస్ వాహనం అందజేత




**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** అహోబిలం క్షేత్రంలో అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ సేవలను ఉపయోగించుకునేందుకు అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శతగోప శ్రీ రంగనాథ యతేంద్ర మహ దేశికన్ స్వామి సోమవారం తమిళనాడులోని చెన్నై ఆశ్రమంలో నూతన అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు మొబైల్ మెడికల్ సర్వీసు సేవల ను ఈ అత్యాధునిక అంబులెన్స్ లో అందు బాటులో ఉంచడం జరిగిందని తెలిపారు అహోబిలం తో పాటు ఆరువేట గ్రామాలలో ప్రజలకు ఈ అంబు లెన్స్ సేవలు అందుబా టులో ఉంటాయని తెలి పారు అలాగే నంద్యాల కర్నూలు కడప జిల్లాలలో కూడా సద్వినియోగం చేసుకోవచ్చని ఈ వాహనాన్ని పి రంగరాజులు అహోబిలం యు డి ఎస్ ఫౌండేషన్ ముంబాయి పండు నో వే ఫౌండేషన్ హైదరాబాద్ వారు అందజేశారని రంగరాజులు ఒక ప్రకటనలో తెలిపారు




## నేటి నుంచి ఆధార్ కేంద్రాలును స్వదివినియోగం చేసుకోవాలి.

### ఎంపీడీవో గోపికృష్ణ



**జూపాడుబంగ్లా నవంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** ప్రజల సౌలభ్యం కోసం గ్రామంలో గ్రామ సచివాలయంలోని మొబైల్ ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆధార్ కార్డ్ అప్ డేటాను వేగవంతం చేయాలని సూచించారు . మెరుగ్గా సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాల సేవలు స్వదివినియోగం చేసుకోవాలని తెలిపారు.సచివాలయ పరిధిలోని విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు నిర్ణయించిన తేదీల్లో సచివాలయలోనే ఆధార్ కేంద్రంలో పుట్టిన తేదీ,చిరునామా,ఫోన్ నెంబర్, అప్డేట్లను చేసుకొనుటకు సరైన ఒరిజినల్ పత్రాలను తీసుకొని రావాలన్నారు. గ్రామాల వారిగా ఆధార్ కేంద్రాలు పోతులపాడు 19-11-2024, తంగడంచ 20-11-2024, మండ్లేము. 1, 21-11-2024, తర్తూర్ 22-11-2024, వరకు ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మురళీకృష్ణ తెలిపారు .